# ★ ఆదినారాయణ - ఆగస్టు 15

శ్రీ కె. వీరభద్రశాస్త్రి, బి. ఏ.,

"సార్"

తలవంచుకొని చకచకా కాగితాలమీద కాగితాలు డిస్పోజ్ చేస్తూవున్న యల్.డి.సి. గుమాస్తా ఆదినారాయణ ఉలిక్కిపడి తలెత్తాడు. ఆ 'సార్' అనే గొంతుక వినపడితే అతనికి ముచ్చెమటలు పోస్తాయి. అది బంట్రోతు వీరాస్వామి కంఠం. ఎప్పుడైనా చీవాట్లు పెట్టడానికి ఆఫీసరు రమ్మనమని కబురుపంపితే తప్ప, అతనిని వీరాస్వామి పలకరించే అలవాటులేదు. పైగా వాడికి తనెప్పుడూ కాఫీకి గూడ డబ్బులు యివ్వలేదు.... ఈసారి ఆఫీసరు ఎందుకు రమ్మన్నాడో? చీవాట్లు ఎందుకో? నిన్న కలెక్టరు పంపిన రిమైండర్కు కాబోలు.. అయినా తన తప్పేమి వుంది? ఆ బాపతు ఫైలు తాసీల్దారుగారి క్యాంపు రికార్డులో వుంచుకొని స్వయంగా ఆ విషయం చూసుకొంటున్నారు. దానిని తనెక్కడ put up చెయ్యగలడు? "అయ్యా ఆ పేపరు తాలూకు ఫైలు మీ దగ్గరే వుందండీ!" అంటే ముందే ఎందుకు చెప్పలేదు, అల్లాంటి అర్జెంటు విషయాలు నాతో చెప్పి స్వయంగా డిస్పోజు చెయ్యరాదా అంటారు. అందుకు కూడ చీవాట్లు తనకే! ఖర్మ!! "అదేమిటి సార్! అల్లా చూస్తారు? ఈ Circular మీద సంతకం పెట్టండి!" అని హెచ్చరించి ఒక కాగితం అందించాడు వీరాస్వామి.

"ఆ! ఏమిటి? సర్క్యులరా? ఏమిటి చెప్మా? ఏ దౌర్భాగ్యుడుకో పెళ్లి కాబోలు? ఏదేనా బహుమతీ యివ్వడంకో సుఖంగా వెయ్యలేమో?"

"ఏమిటండీ! సర్క్యులర్ చూడమని చేతికి యిస్తే, నా మొహంకేసి చూస్తూ కూర్చుంటారేం? ఇల్లా అయితే దీనిని సాయంత్రంలోగా అందరికీచూపెట్టినట్లే?" అని విసుక్కొన్నారు వీరాస్వామి.

"ఓ! I am Sorry".... "ఓస్" యిదిటయ్యా? దీని దుంప తెగా? ఏమిటో అని హడలి చచ్చాను. రేపు August 15 వ తేదీ కదూ? మర్చిపోయా సుమీ?" అంటూ ఆదినారాయణ కాగితంమీద సంతకంపెట్టి తేలికపడ్డ హృదయంతో దానిని వీరాస్వామికి యిచ్చాడు.. ఇంతకు రేపు కలెక్టరుగారు పెరేడులో సైనిక వందనం తీసికొంటారు గాన అందరినీ రమ్మనమని ఆహ్వానం....

ఆగస్టు 15.... అవును రేపు 15 వ తేదీ అంటే ఆఫీసుకు శలవు!! హాయి హాయి!! బ్రిటిష్వాడు పోతూ పోతూ యిదొక మంచి పని చేసిపోయాడు. వాడి పుణ్యమా అంటూ రేపైనా యింట్లో హాయిగా కూర్చోవచ్చు. రేపు పెరేడు చూడడానికి తాసీల్దారు తప్పక వెళ్తాడు గనుక ఆఫీసు మూసేస్తాడు పోనీ!.... ఇదీ అదృష్టమే!!! ఇప్పటిక్కి ఎన్ని ఆదివారాలు క్రితం తను విశ్రాంతి తీసికొన్నాడు??? ప్రతి ఆదివారం ఏవో అర్జంటు వర్కు. తన మేనమామట సుస్తీ చేసిందని తెల్సింది. వెళ్దామని నెలరోజుల నుంచి ప్రయత్నం? కాని కుదిరితేగా? తల్లిని పంపించి షావుకారోవలసి వచ్చింది! ఇంతకీ తనకు ఏలినాటి శని పట్టి పీడిస్తున్నాడు. గాకపోతే యీ కష్టాలేమిటి? హాయిగా బ్రతకవలసిన జాతకంట తనకి! రాహు మహా దశలో రాజయోగంట! రాజ్య యోగమో దాస్య యోగమో!??

◆ ◆ ◆

ఆనాడు చీకటిపడుతూ వుండగానే ఉత్సాహంగా యింటికి చేరిన ఆదినారాయణను చూసి భార్య పిల్లలుకూడ ఆశ్చర్యపోయారు! ఏమిటీ విపరీతం? రాత్రి 10 గంటలకుగాని రానివాడు వెందరాళే రావడం, పైగా ఉత్సాహంగా వుండడం చాల ఆశ్చర్యంగానే వుంది! వాలు కుర్చీలో వాల్చబడి కళ్లుమూసుకొని కూర్చున్నాడు ఆదినారాయణ తండ్రి నిశ్చలతకు భంగం రాకుండా దూరంగా నిశ్శబ్దంగా నిల్చున్నారు పిల్లలు.

"ఇదిగో రుక్కూ! యిల్లారా!"

భార్య వులిక్కిపడింది. తననే నా పేరుతో పిలవడం ఏమిటీ?? ఏమిటీ వింత?? ఆదినారాయణ పెళ్లాన్ని పేరుతో యింత వరకు పిలవలేదు.

"కూడు! రేపు ఆగస్టు పదిహేను అంటే మనకు స్వాతంత్ర్యం వచ్చినరోజు సుమారు మూడు శతాబ్దాలుగా బానిస శృంఖలాలలో మ్రగ్గిపున్న భారతమాత యొక్క బందిఖానా తప్పించిన పర్వదినం. ఎందరో వీరులు తమ ప్రాణాలు ఒడ్డి సంపాదించారు అమూల్య రోజుని...."

(ఏమిటీ ధోరణి!! పిచ్చిగాని పట్టిందా?) రుక్మిణి కంగారు పడింది.

"చూడు రుక్కూ! (మళ్లీ అదే పిలుపు యీసారి ఆదినారాయణ భార్య కొంచెం సిగ్గు పడింది!) రేపు మనకు మహా పర్వదినం కనుక పండుగ చేసుకోవాలి. అందుచేత నువ్వు చేయవలసిన కార్యక్రమం చెప్తా విను. ఒరే కిట్టూ! ఉమా! యిల్లా రండి! రేపు మీకు స్కూలు లేదు కదూ? ఎందుచేత?

"రేపు శలవు నాన్నగారూ!!"

"కరెక్టు! శలవు ఎందుకో తెలుసా? రేపే మనకు స్వాతంత్ర్యం వచ్చినరోజు. అంటే మనకు స్వరాజ్యం యిచ్చి యింగ్లీషువారు వాళ్లదేశం వెళ్ళిపోయారన్నమాట. అప్పటినుంచీ మనవాళ్ళే రాజ్యం చేస్తున్నారు. అంటే మన దేశంలో డబ్బు, సరుకులు యింకొకరు దోచుకోరు! మనం పండించుకునేవి మనమే హాయిగా తినవచ్చు. మన నోట్లోది యింకోళ్లు లాక్కోరు తెల్సిందా?"

పిల్లలు యిద్దరూ, తమకేం అర్థంకాకపోయినా, తండ్రి తమతో అంత చనువుగా యిదివరలో మాట్లాడక పోవటం

(తరువాయి 22 వ పేజీలో)

# ఆగస్టు 15

(11 వ పేజీ తరువాయి)

చేత కొంచెం బిత్తరపోయి, మరికొంచెం ఉత్సాహంగాను 'ఆ' అని తలయూపారు! అయితే వాళ్లకి ఒక్కటిమాత్రం అర్థం అయింది. దీపావళి, దసరాలలాగ, రేపు కూడ ఒక పండుగ అని కిట్టు రెండో క్లాసు ఉమ అ, ఆలు చదువుతున్నారు.

"అందుచేత మనం ఏం చేద్దామంటే రేపు తెల్లవారు ఝామునే లేచి, తలంటు పోసుకొని, మన జాతీయ జండా ఎగరవెయ్యాలి. కొత్త జండా తెచ్చాను. తెల్సిందా? ఇదిగో యిల్లా చూడు! రేపు మైసూరుపాకు, పులిహోర చెయ్యి. ఆ! అన్నట్టు మర్చిపోయా! మా హెడ్‌గుమస్తా కుటుంబం వూళ్ళోలేరుట. పాపం హోటలులో తింటున్నారు. రేపు ఒక పూట మన యింటికి భోజనానికి రమ్మనమని చెప్పి వచ్చాను!

"ఈయన ఉత్సాహం ఎందుకో అర్థం అయింది.... బహుశా రేపు శలవుకాబోలు)

"రేపు నేను ఆఫీసుకి వెళ్ళను.... కలెక్టరుగారు పేరేను తీసికొంటారట. మమ్మల్నందరినీ రమ్మనమని సర్క్యులర్ పంపించారు.... అందుకని రేపు ఏడు గంటలకల్లా నేనూ, పిల్లలూ పెరేడు చూసి వస్తాము. భోజనాలు అయ్యాక మధ్యాహ్నం మేటనీకి వెళ్దాం. ఏం తెల్సిందా?

ఆదినారాయణ కాస్త వూపిరి తీసికొని మళ్ళీ కళ్లుమూసుకుని కుర్చీలో జార్లపడ్డాడు ఆసమయంలో అతనిలోంచి ఆఫీసులో చెయ్యవలసిన పని, బెడద, తాసీల్దారుగారి చీవాట్లు తాత్కాలికంగా మాయమవడంతో. అతని హృదయం తేలికపడింది.... ఆ రాత్రి నాల్గు గంటలకి అలారం పెట్టుకొని పడుకున్నాడు.

♦ ♦ ♦

"ఏమండీ! మిమ్మల్నే!"

గబుక్కున లేచాను ఆదినారాయణ! అప్పుడే నాల్గు అయిపోయింది లావుంది!! ఛా ఛా! వెధవ మొద్దునిద్ర!! అలారం కొట్టినా మెలుకువ రాలేదు!! నయం భార్యకైనా మెలుకువ వచ్చింది. త్వరత్వరగా స్నానం వగైరా కానియ్యి, తన చేత్తో జాతీయపతాకం ఎగరెయ్యాలి!

"మిమ్మల్నేనండి! లేచి కూర్చుని నిద్ర పోతున్నారేమిటి!"

"ఆ! లేచాను! నిద్రపోవటంలేదే! అలారం కొట్టేసిందా? నాకు మెలుకువే రాలేదు!"

"ఇంకా నాల్గు అవలేదులెండి. మూసుం పావు అయింది. మీరోసారి లేచి ఆ బొంతయిల్లా పడెయ్యండి!!"

"ఏమిటి!!! ఇంట్లోకి రాకూడదూ నువ్వు....!!!

హోరి ఆదినారాయణా! నీకు స్వాతంత్ర్యం ఎక్కడిదిరా??

—o—


భయపడకండి

పోలియో అను పిలువబడు స్నాయువాతం చూసి భయపడకండి.

ఆయుర్వేద పద్ధతులలో గ్యారంటీగా కుదర్చ గలం.
ఇప్పటికే ఎన్నో కేసులు కుదిర్చాం.

వివరములకు:

శ్రీ లక్ష్మీ నృసింహ
ఆయుర్వేద వైద్యశాల
మచిలీపట్నం.


ఆర్యా,

శ్రీ కొడాలి దామోదరయ్యగారి అధ్యక్షతన కళాభిమానులు సమావేశమై విజయవాడ పట్టణములో ఒక నూతన ఆదర్శప్రాయమైన కళాసంస్థను లోగడ సమావేశములలో ఏర్పాటు చేసుకొనిన ప్రకారము ఈ దిగువ సభ్యులలో "ఉదయభారతి" అను పేర నిర్మాణము జేసియున్నారు.

అధ్యక్షులు: కొడాలి దామోదరయ్య.
ఎం. ఎ. ఎల్. ఎల్. బి.

ఉపాధ్యక్షులు:
శ్రీ కవులూరి వెంకటేశ్వరరావు,
బి. ఎ. బి. ఎల్.
,, డాక్టరు కె. కె. వీరయ్య

కార్యదర్శి: శ్రీ మల్లాది క్రిష్ణయ్య.
యం. కాం, యల్. యల్. బి.

సంయుక్తకార్యదర్శి: యం. జయరామారావు
కోశాధికారి: ,, యం. మల్లిఖార్జునరావు
కార్యవర్గసభ్యులు: ,, యం. యస్. చౌదరి
,, టి. వై. యల్. యస్. హెచ్. ప్రసాదరావు
,, జె. కృష్ణమూర్తి, యఫ్. అహమ్మద్

దర్శకుడు అండ్ ప్రయోక్త:
,, కొడాలి ఆదిశేషయ్య

సంరక్షక కమిటి: ,, యం. క్రిష్ణయ్య
,, యం. మల్లిఖార్జునరావు
,, యం. వి. సత్యనారాయణరావు
,, కె. ఆదిశేషయ్య, దామోదరయ్య.

నిర్మాణ కమిటి: ,, యం. వి. సత్యనారాయణరావు
,, యం. మల్లికార్జునరావు
,, కె. ఆదిశేషయ్య

ఈ సంస్థను రిజిష్టరు గావించుటకు ఏకగ్రీవముగా తీర్మానించుకొని దానికి కావలసిన విధిని ఏర్పాటు చేసుకొనడమైనది.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు నాటకములపై విధించిన వినోదపు పన్ను రద్దుచేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించడమైనది.

ఈ పై నుదహరించిన అంశములను దయచేసి మీ పత్రికలో ప్రచురించి కళాభిలాషులకు వెల్లడిచేయ ప్రార్థన. ఇట్లు,

కార్యదర్శి
ఉదయభారతి, విజయవాడ.